నేటి దినపత్రిక
# సూర్య
బుధవారం22 నవంబర్ 2023 పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# సూళ్లూరుపేట అభివృద్ధికి పెద్దపీట

**నాయుడుపేట , మేజర్ న్యూస్**
**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమాన భాగస్వామ్యంతో రూ.94.75 కోట్ల నిధులతో ఇసుకమేట తొలగింపు పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని, దీంతో సుమారు 20 వేల మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు విరజిమ్మనున్నాయని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి చెప్పారు. బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో సీఎం వైఎస్ జగన్ ఇవాళ్టి సూళ్లూరుపేట పర్యటన రద్దయింది.**

- మత్స్యకారుల సంక్షేమ ప్రభుత్వ లక్ష్యం
- త్వరలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఎమ్మెల్యే కిలివేటి కి హామీ
- 20 వేల మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు
-తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి



అయితే మత్స్యకారులకు సాయం అందించే కార్యక్రమం మాత్రం వాయిదా పడలేదు. తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వీడియో కాన్ఫరెన్స్ లో నిర్వహించిన కార్యక్రమంలో నెల్లూరు కలెక్టర్ కార్యాలయం నుంచి తిరుపతి ఎంపీ గురుమూర్తి పాల్గొన్నారు.ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో ఎంపీ మాట్లాడుతూ సీఎం జగన్ ఆదేశాల మేరకు ఏడాదికి పైగా కేంద్రమంత్రిత్వశాఖలు, అధికారులతో సమన్వయం చేసుకుంటున్నట్టు చెప్పుకొచ్చారు. ఈ సమన్వయం ఫలితంగా మత్స్యకారులకు బతుకులు పూర్తిగా మారనున్నాయన్నారు. అలాగే ఓఎన్జీసీ సంస్థ పైప్‌లైన్ పనుల కారణంగా జీవనోపాధి కోల్పోయిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల్లోని 23,458 మంది మత్స్యకార కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వ చొరవతో ఓఎన్జీసీ ద్వారా నాలుగో విడతగా ఒక్కొక్కరికి నెలకు రూ.11,500 చొప్పున 6 నెలలకుగానూ రూ.69,000, మొత్తం రూ.161.86 కోట్ల ఆర్థిక సాయాన్ని నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి సీఎం జగన్మోహన్ రెడ్డి గారు జమ చేయడం సంతోషకరమన్నారు. దాదాపు రెండు దశాబ్దాలుగా వేలాది మంది మత్స్యకార కుటుంబాలకు ఇబ్బందిగా తయారైన పులికాట్ సరస్సు ముఖద్వారం పూడిక సమస్య ఎట్టకేలకు త్వరలో పరిష్కారం కానుందని తిరుపతి ఎంపీ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చొరవతోనే మత్స్యకార దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం అవుతున్నాయని ఆయన తెలిపారు.

# కావలి టిడిపి అభ్యర్థి కోసం మల్లగుల్లాలు ..!!

## -కావ్య కృష్ణారెడ్డి కి ఎంపీ నా ..ఎమ్మెల్యే నా..?

## - ఈనెల 27న చంద్రబాబు సమక్షంలో చేరిక



**కావలి ,మేజర్ న్యూస్** తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ అభ్యర్థి కోసం ఆ పార్టీ అధిష్టానం మల్ల గులాలు పడుతోంది. ఇప్పటికే కావలి టికెట్ కోసం అనేక మంది పోటీ పడుతున్నారు. ప్రధానంగా మాలేపాటి సుబ్బానాయుడు, కావ్య కృష్ణారెడ్డి, పసుపులేటి సుధాకర్ తోపాటు బీద రవిచంద్ర పేర్లు ప్రచారంలో ఉన్నాయి. అయితే ఎన్నికల సమీపిస్తున్న వేళ టిడిపి అధిష్టానం కావలి నియోజకవర్గం పై దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో కావ్య కృష్ణారెడ్డిని ఎమ్మెల్యే గా బరిలో దింపాలి అనే ఆలోచనలో నారా చంద్రబాబు నాయుడు... . లేక ఎంపీగా అవకాశం కల్పిద్దామా అన్న ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై గత కొద్దిరోజులుగా పెద్ద ఎత్తున చర్చలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో మంగళవారం రాత్రి కావలి టిడిపి టికెట్ కావ్య కృష్ణారెడ్డికి ఖరారు అయిందన్న విశ్వసనీయ సమాచారం. అయితే జిల్లా పార్టీ పెద్దలు మాత్రం ఇంకా ఎవరికి ఖరారు కాలేదని పేర్కొంటున్నారు. మొత్తం మీద కావలి టికెట్టు పై టిడిపిలో ఉత్కంఠ కొనసాగుతుంది. ఇదిలా ఉంటే ఈనెల 27వ తేదీన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో కావ్య కృష్ణారెడ్డి చేరుతున్నారని, అప్పుడు అధికారికంగా ఆయన పేరు చంద్రబాబు వెల్లడిస్తారని సమాచారం.

## తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ
# విజయభేరి మ్రోగించనుంది

- రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ నాయకత్వంలోనే తెలుగు రాష్ట్రాల అభివృద్ధి
- మార్పు కోరుకుంటున్న తెలంగాణ ప్రజలు
- వారం రోజుల పాటు పర్యటించిన డాక్టర్ పల్లం రెడ్డి యశోధర



**నెల్లూరు ,మేజర్ న్యూస్** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయభేరీ మ్రోగించబోతుందని ఆ పార్టీ నేత డాక్టర్ పల్లం రెడ్డి యశోధర ఆశాభావం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల పిలుపుమేరకు ఆమె తెలంగాణ రాష్ట్రంలో

మిగతా 2లో

# అంగన్వాడీ పరిధిలో విశిష్ట సేవలను అందించాలి

## - కలెక్టర్ హరి నారాయణన్



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్ )**ంగన్వాడి కేంద్రం పరిధిలో గల గర్భవతులు, తల్లులు, 0-6 సంవత్సరాల వయస్సు పిల్లల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక దృష్టిసారించి, వారి ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ యం. హరి నారాయణన్, ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన

మిగతా 2లో

# అంగన్వాడీ పరిధిలో విశిష్ట సేవలను అందించాలి



చాంబర్లో జిల్లా కలెక్టర్ హరి నారాయణన్, సిడిపిఓలు, అసిస్టెంట్ సిడిపిఓలతో సమావేశమై స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భవతులు, తల్లులు, 0–6 సంవత్సరాల వయస్సు పిల్లల సంక్షేమానికి అమలు చేస్తున్న కార్యక్రమాల పురోగతి, లక్ష్యాలపై సెక్టార్ వారీగా, ప్రాజెక్ట్ వారీగా సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి అంగన్వాడి కేంద్రం పరిధిలో గల గర్భవతులు, తల్లులు, పిల్లల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా రక్తహీనతగల గర్భవతులు, బాలింతలు, తక్కువ ఎత్తు, బరువు తక్కువ వున్న పిల్లల ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు. గర్భవతులు, బాలింతలు, పిల్లల్లో రక్త హీనత లేకుండా అవసరమైన పౌష్టికాహారం వారికి అందచేసేలా తగు చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి నెల పిల్లల ఎత్తు, బరువు వివరాలు సంబందిత రిజిష్టర్స్, ఆన్ లైన్ నందు నమోదు చేయడంతో పాటు రిజిస్టర్స్ నిర్వహణ కచ్చితంగా వుండాలన్నారు. ప్రతి నెలా 1వ తేదీ నుండి 10వ తేదీ వరకు ఈ ప్రక్రియ కచ్చితంగా అమలు జరగాలని, ఈ ప్రక్రియను పర్యవేక్షించాల్సిన బాధ్యత సంబంధిత సిడిపిఓలు, సూపర్వైజర్ల పై వుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు. అంగన్వాడీ కేంద్రాల తనిఖీల సందర్భంగా రిజిస్టర్స్ లో ఎక్కడైనా తేడాలు గుర్తిస్తే సంబంధిత సిడిపిఓ లు, సూపర్వైజర్స్ పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా పిల్లల ఆధార్ నమోదు ప్రక్రియ నూటికి నూరు శాతం పూర్తి చేయాలని, గ్రోత్ మోనటరింగ్ రిజిస్టర్ సక్రమంగా నిర్వహించాలని, లెక్కల్లో తేడాలు నమోదు చేస్తే సంబంధిత వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. తక్కువ ఎత్తు, బరువు తక్కువగా ఉన్న పిల్లల పై ప్రత్యేక పర్యవేక్షన ఉండేలా చర్యలు తీసుకోవడం తో పాటు వారి ఆరోగ్యం పెంపొందించే దిశగా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించాలని సూచించారు. టేక్ హెూమ్ రేషన్ పంపిణీ ప్రక్రియ ఖచ్చితంగా ఎఫ్ఆర్ఎస్ ఆన్ లైన్ విధానంలో అందచేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు. ఎఫ్ఆర్ఎస్ ఆన్ లైన్ విధానంలో కాకుండా ఆఫ్ లైన్ విధానంలో టేక్ హెూమ్ రేషన్ ను పంపిణీ చేసినట్లయితే సంబంధిత అంగన్వాడీ టీచర్స్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఐసిడిఎస్ పిడి ని ఆదేశించారు. విధి నిర్వహణలో అలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు. సిడిపిఓ లు, సూపర్వైజర్లు ప్రతి నెలా కనీసం 50 విజిట్స్ తగ్గకుండా రక్తహీనత వున్న గర్భవతులు, తల్లులు, పిల్లల గృహాలను సందర్శించి వారు క్రమం తప్పకుండా పౌష్టికాహారం, ఐరన్ మాత్రలు తీసుకుంటున్నారా లేదా పర్యవేక్షించాలన్నారు. ఈ విజిట్స్ కు సంబంధించి ప్రతి వారం నివేదికను అందచేయాలని జిల్లా కలెక్టర్, ఐసిడిఎస్ పిడి ని ఆదేశించారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ హేన సుజన, సిడిపిఓ లు, అసిస్టెంట్ సిడిపిఓ లు తదితరులు పాల్గొన్నారు.

# మోటర్లు, లారీ టైర్లు దొంగతనం ముఠా అరెస్ట్.

**ముత్తుకూరు నవంబర్ 21 ( మేజర్ న్యూస్)** వ్యవసాయ మోటర్లు ఆక్వా గుంటలువద్ద ఏరియేటర్లు దొంగతనాలు చేస్తున్న ముగ్గురు దొంగలను పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం పోలీస్ శాఖ మీడియా సమావేశం నిర్వహించింది. కృష్ణపట్నం పోర్ట్ సర్కిల్ సిఐ వెంకటరెడ్డి విలేకరులతో మాట్లాడారు. కోళ్ళమిట్ట ,బావి తోపు గ్రామాలకు చెందిన నెల్లూరు నారాయణ, తిరుమూరు అశోక్, పురిణిమహేష్ స్నేహితులు. దొంగతనాలకు అలవాటు పడినారు. తాళ్లపూడి, చలివేంద్రం, సుబ్బారెడ్డి పాలెం, బలిజ పాలెం, వ్యవసాయ మోటర్లు,ఏరియేటర్లు దొంగతనాలు చేసి చెడు అలవాట్లకు బానిసై వచ్చిన డబ్బులు ఖర్చు పెట్టుకునేవారు. కప్పల దొరువు గ్రామంలోని కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కూడా హుండీలో ఉన్న సొమ్మును దొంగతనం చేశారు. ప్రాజెక్టులో ఉన్నటువంటి చిన్న చిన్న వస్తువులను దొంగలించేవారు. బావి తోపు గ్రామం నందు ఒక గదిలో ఉంచబడిన 8 లారీలకు చెందిన టైర్లను దొంగతనం చేశారు. ఈ ముగ్గురు దొంగలను పోలీస్ శాఖ అరెస్ట్ చేసింది. వారి వద్ద నుండి సుమారుగా 5 లక్షలు విలువ



చేసేటటువంటి వ్యవసాయ మోటర్లు, ఎనిమిది లారీ టైర్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ విషయాలను కృష్ణపట్నం పోర్ట్ సర్కిల్ సీఐ వెంకటరెడ్డి మీడియాకు తెలిపారు. ఈ నేపథ్యంలో దొంగలను పట్టుకోవడంలో సొమ్మును రికవరీ చేయడంలో ప్రతిభ చాటిన పోలీస్ సిబ్బందిని అభినందించారు.

# రోశనూరులో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ



**ముఖ్య అతిథిగా పాల్గొన్న నెలవల**

**సత్యంరాజు ఆధ్వర్యంలో కార్యక్రమం**

**పెద్ద ఎత్తున్న పాల్గొన్న ప్రజలు**

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**మండలంలోని రోశనూరు పంచాయతీ నందు దళితవాడలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అను కార్యక్రమం రోశనూరు గ్రామంలో స్థానిక నాయకులు సత్యంరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమానికి ముఖ్య అతిధులుగా సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం హాజరయ్యారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ..మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రెగ్యులర్ బెయిల్ రావడంతో వారు ఆనందంతో హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా టీడీపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల కోసం ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు.సియం జగన్ మెహన్ రెడ్డి ప్రభుత్వంలో దళితుల పై దాడులు ఎక్కువ అయ్యాయని ఇలాంటి దుర్మార్గమైన పాలన పోలంటే రానున్న రోజుల్లో సైకిల్ గుర్తుపై ఓటేసి చంద్రబాబు నాయుడు ని గెలిపించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య,నాయకులు వట్టికుండల శేఖర్ నాయుడు, దామెర ప్రసాద్ నాయుడు, పెళ్లకూరు ప్రసాద్ నాయుడు,యుగంధర్, హరినాయిడు,వేలూరు రమణయ్య, సూళ్లూరుపేట నియోజకవర్గ ఐ టీడీపీ అధ్యక్షులు గోపాల్ కృష్ణా,మండల ఐ టీడీపీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయభేరి మ్రోగించనుంది



పర్యటించారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేత బట్టి విక్రమార్క తో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. వర్ధన్నపేట అభ్యర్థి నాగరాజు ను గెలిపించాలని యశో ధర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే ఘనపూర్ ఇందిరా తో కలిసి ప్రచారం నిర్వహించారు. కర్ణాటక రాష్ట్ర మాజీ హెల్త్ మినిస్టర్, మాజీ ముఖ్యమంత్రి గుండురావు తనయుడు దినేష్ గుండురావు లతో ఆమె పర్యటించారు. రాహుల్ గాంధీతో కలిసి అనేకచోట్ల పాదయాత్రలో పాల్గొన్నారు. వరంగల్ వెస్ట్ అభ్యర్థి రాజేంద్ర రెడ్డి ప్రచార కి నిర్వహించారు. మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ తో కలిసి హుస్నాబాద్ ప్రాంతంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. టి సి సి సి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఆసిఫాబాద్ అభ్యర్థి శ్యాం నాయక్ నిర్వహించిన సభలో ప్రియాంక గాంధీ తో పాటు డాక్టర్ యశో ధర కూడా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువాతో సత్కరించారు. అనంతరం చెన్నూరు అభ్యర్థి వివేక్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా మందని నియోజకవర్గంలో దుడ్డిల శ్రీధర్ బాబుతో కలిసి ప్రచార రథం పై ప్రచారం నిర్వహించారు. హుజురాబాద్ అభ్యర్థి ప్రవీణ్ ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. ప్రచారం ముగించుకుని వచ్చిన డాక్టర్ పల్లం రెడ్డి యశో ధర మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణలో నిర్వహించిన ఎన్నికల ప్రచార విషయాలను ఆమె వివరించారు. తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. దేశ ప్రజలు సైతం రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ల నాయకత్వాన్ని కోరుకుంటున్నారని స్పష్టం చేశారు.

## తూపిలి పాలెం తీర ప్రాంతాన్ని పరిశీలించిన రెవెన్యూ పోలీస్ అధికారులు



**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు మండలంలోని లో లెవెల్ వంతెనలను, తుపిలిపాలెం సముద్ర తీరప్రాంతాన్ని రెవెన్యూ పోలీస్ అధికారులు మంగళవారం పరిశీలించారు.గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ముందు జాగ్రత్తగా వాకాడు తాసిల్దార్ నరసింహారావు వాకాడు సబ్ ఇన్స్పెక్టర్ రఘునాథ్ బాలిరెడ్డి పాలెం ఎ గంగన్న పాలెం గ్రామాల మధ్య స్వర్ణముఖి నది వంతెనను పరిశీలించారు.అలాగే తుపిలిపాలెం గ్రామంలోని మత్స్యకారులకు ఈ సమయంలో వేటకు సముద్రంలోకి వెళ్ళవద్దని తెలిపారు.

## అధికారులకు నాయకులకు ప్రత్యేక ధన్యవాదములు

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**సీఎం జగన్మోహన్ రెడ్డి సభను సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, ఎన్డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో విజయవంతం చేసేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పీటీసీ నన్నం ప్రిస్కిల్లా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. జోరు వానలోనూ అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తెల్లవారుజాము నుంచే సూళ్లూరుపేటలో జరిగే సీఎం సభకు తరలి వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. వైఎస్సార్ ఎక్కడ కార్యక్రమానికి బయలు దేరినా వర్షం తోడుగా వచ్చేదని, నేడు అయన కుమారుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డికు కూడా వరుణ దేవుడు తోడుగా ఉంటూ విస్తారంగా వర్షాలు వస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరణం రఘునాయుడు, గుండాల సురేష్ రెడ్డి, సాగి జితేంద్ర, బండి బాలు, అట్ల గోపాల్, మట్టిపాటి చెంగయ్య పాల్గొన్నారు.

## సాగరంలో ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** మండల కేంద్రమైన అనంతసాగరంలోని గ్రంథాలయంలో మంగళవారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం జరిగింది.జే వి వి నాయకులు వేము పెంచలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రంథాలయాలు సాధారణ పాఠ్యపుస్తకాల కు అదనంగా విజ్ఞానాన్ని అందిస్తుందని,ప్రపంచవ్యాప్త జ్ఞానాన్ని అందిస్తుందని విద్యార్థులు ముఖ్యంగా యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. గ్రంథాలయంలో వందలాది పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని పోటీ పరీక్షలకు చక్కగా ఉపయోగపడతాయని ఎంఈఓ బాలకృష్ణారెడ్డి అన్నారు. వారోత్సవాల్లో భాగంగా పలు పోటీలలో పాల్గొని గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. గ్రంథాలయ అధికారి డి నారాయణ, జిల్లా పరిషత్ హెచ్ఎం లక్ష్మీ ప్రసన్న, ఎంఈఓ 2 ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

### నిరాశ్రయుల వసతి గృహంలో అన్నదానం



**గూడూరు రూరల్, మేజర్న్యూస్** గూడూరు పట్టణం గమళ్ళపాలెంలో మెప్మా ఆద్వర్యంలో మైఫ్రెండ్స్ అసోసియేషన్ వసతి గృహం లోని నిరాశ్రయలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం మద్యాహ్నం శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు విజయవాడ రైల్వే డివిజన్ డిఆర్యుసిసి మెంబర్ రొటేరియన్ పిహెచ్ఎఫ్ డాక్టర్ బి.శ్యామసుందరరావు(మయూరి శ్యామ్ యాదవ్) దాతృత్వంతో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ నిరాశ్రయులు, నిరుపేదలకు అన్నదానం చేయడం దేవుడిచ్చిన వరంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరి, ఉష మరియు కేర్ టేకర్ రమేశ్ పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయి చదరంగం పోటీల్లో శ్రీ గాయత్రి విద్యార్థుల ప్రతిభ..

### మూడు బంగారు పతకాలు సాధించారు...

**పొదలకూరు మేజర్ న్యూస్..**విజయవాడ లోని కానూరు వద్ద ఆదివారం జరిగిన రాష్ట్ర స్థాయి చదరంగం పోటీల్లో పొదలకూరు కు చెందిన శ్రీ గాయత్రి విద్యామందిర్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. 9వ తరగతి చదువుతున్న చేతన్ సంహిత్ రెడ్డి, 8వ తరగతి చదువుతున్న ప్రణవ్ కుమార్, ప్రణీత్ కుమార్ ముగ్గురు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు, ప్రశంసాపత్రాలు సాధించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ చైతన్య కుమార్ రెడ్డి మాట్లాడుతూ తమ స్కూల్ లో చదువుతో పాటు ఆటలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. నిపుణులైన శిక్షకుల చేత చదరంగం, కబడి, కోకో, క్రికెట్, షటిల్, క్యారమ్స్ వంటి ఆటలలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నన్నారు. అలాగే సంగీతంలో కూడా శిక్షణ ఇస్తున్నామన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటపోటీల్లో రాణిస్తున్న తీరు చూస్తుంటే గర్వంగా వుందన్నారు. గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రబాబు, ఏడుకొండలు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సాగరంలో ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు





**అనంతసాగరం (మేజర్ న్యూస్)** మండల కేంద్రమైన అనంతసాగరంలోని గ్రంథాలయంలో మంగళవారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం జరిగింది.జే వి వి నాయకులు వేము పెంచలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రంథాలయాలు సాధారణ పాఠ్యపుస్తకాల కు అదనంగా విజ్ఞానాన్ని అందిస్తుందని,ప్రపంచవ్యాప్త జ్ఞానాన్ని అందిస్తుందని విద్యార్థులు ముఖ్యంగా యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. గ్రంథాలయంలో వందలాది పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని పోటీ పరీక్షలకు చక్కగా ఉపయోగపడతాయని ఎంఈఓ బాలకృష్ణారెడ్డి అన్నారు. వారోత్సవాల్లో భాగంగా పలు పోటీలలో పాల్గొని గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. గ్రంథాలయ అధికారి డి నారాయణ, జిల్లా పరిషత్ హెచ్ఎం లక్ష్మీ ప్రసన్న, ఎంఈఓ 2 ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే రామిరెడ్డి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో మంగళవారం జోరు వర్షంలో కూడా6,7 వార్డులలో గడపగడపకు మన కార్యక్రమాన్ని అవార్డు నాయకులు, ప్రజలతో కలిసి కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆరో వార్డులు డ్రైనేజీ శంకుస్థాపన కు పూజలు నిర్వహించారు. అనంతరం ప్రతి గృహానికి వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి గృహానికి వివరిస్తూ మరల జగన్మోహన్ రెడ్డికి ఓటు వేసి ముఖ్యమంత్రి చేయాలని ఆయన కోరారు. అనంతరం ఎమ్మెల్యే రామిరెడ్డి మాట్లాడుతూ, కావలి నియోజకవర్గం లో సుమారు 4,500 కోట్ల రూపాయలతో శంకుస్థాపనలు కానీ అభివృద్ధి పనులు కానీ జరిగాయని తెలిపారు. అలాగే కొన్ని కొన్ని పొరపాట్లు తప్పిదాలు జరుగుతాయి దాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతిపక్షాలు గోల చేయడం సమంజసం కాదని కావలి నియోజకవర్గం అభివృద్ధి చేసేందుకు మీరు కూడా రావాలే కానీ బురద చల్లకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెనిగర్ల మహేంద్ర యాదవ్, పుత్తూరు నాగాచారి వైసిపి నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థుల వర్క్ బుక్కు పరిశీలించాలి.



**ఉదయగిరిమేజర్ న్యూస్.**ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు ప్రతి రోజు విద్యార్థుల వర్క్ బుక్స్ పరిశీ లించి వారికి తగు సూచనలు ఇవ్వాలని ఎంఈవో -1 మస్తాన్వలి పేర్కొన్నారు. ఆయన మంగళ వారం పట్టణంలోని ఉర్దూ బాలికపాఠశాలను ఆకస్మకంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా విద్యార్థుల పఠ నాసామర్థ్యాలు, తరగతివారీగావిద్యార్థుల స్థాయి అను పరిశీలించి వర్క్ బుక్స్ తనిఖీ చేశారు.ఆనంతరంఆయన మాట్లాడుతూ వెనుబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధకనపరిచి వారి తరగతి స్థాయి సామర్థ్యాలు పెంచాలన్నారు. వర్క్ బుక్స్లో విద్యార్థులు వ్రాసిన తప్పులనుగుర్తించి వారికి తెలియజేయాలన్నారు. పాఠశాల్లోనే మధ్యాహ్నభోజనం తయారు చేయాలన్నారు. పాఠశాల ఆవరణలో ఖాళీగావున్న స్థలాన్ని విద్యార్థులకు ఆటస్థలుగా మార్చేందుకు తన స్వంతనిధులు రూ.15వేలు ఖర్చుచేసిన ఉపాధ్యా యుడు కరీంను అభినందించారు.

### గ్రందాలయాలు విజ్ఞాన భాండాగారాలు

ఉదయగిరి మేజర్ న్యూస్ గ్రంథాలయాలు విజ్ఞాన భాండగారాల లాంటివని జడ్పీకో-ఆప్షన్ సభ్యులు గాజులతాజాద్దీన్ పేర్కొన్నారు. ఆయన మంగళవారం స్థానిక శాఖా గ్రంథాలయంలో జరిగిన గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గ్రంథాలయాలు మేధాశక్తిని పెంపొందిస్తాయన్నారు. విద్యార్థులుప్రతి రోజు గ్రంథాల యాలకు వెళడం అలవర్చుకోవాలన్నారు. ప్రస్తుతం పలు పాఠశాల్లో కూడా గ్రంథాలయాలు ఏర్పాటుచేసి ప్రభుత్వం అవసరమైన విజ్ఞాన పుస్తకాలను అందు బాటులో వుంచిందన్నారు. గ్రంథాలయాల్లో అన్ని రకాలపుస్తకాలు అందుబాటులో వుంటా యన్నారు. అనంతరం వివిధ పోటిల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో షేక్ మస్తాన్వలి, జూనీయర్ కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్,గ్రంథాలయ అధికారి ఫజూలుల్లా, ఉపాధ్యాయులుఆంజాద్ బాషా వాని తదితరులుపాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, CHENNULURU GOPALA KRISHNA MURTHY S/o CHENNULURU PUNNA RAO (Old Name) Bearing Passport No. R1863475 resident of D.No.11-833, Boggula Street, Near Nalugu Kalla Mandapam, Santhapeta, Nellore,SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **CHANDALURU GOPALA KRISHNA MURTHY S/o CHANDALURU PUNNA RAO** (New Name).

**CHANGE OF NAME**

I, CHENNULURU NAGA MALLESWARI W/o CHENNULURU GOPALA KRISHNA MURTHY (Old Name) Bearing Passport No. T3497899 resident of D.No.11-833, Boggula Street,Near Nalugu Kalla Mandapam, Santhapeta, Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **CHANDALURU NAGA MALLESWARI W/o CHANDALURU GOPALA KRISHNA MURTHY** (New Name)

**CHANGE OF NAME**

I, NAMBURI VENKATA SURYA RAJENDRAVARAPRASADA RAO (Old Name) resident of D.No. 1-176, Narasimhulu Setty Street, Near Mahalakshmi Temple, Nawabpet, Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **NAMBURI PRASAD RAO S/o NAMBURI SRI RANGANAYAKULU** (New Name).

### ఎమ్మెల్యేచే 18.63లక్షల సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గంలోని పలువురు అనారోగ్యంతో బాధుపడుతున్న వారికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మంజూరు చేసిన సిఎం సహాయనిధుల చెక్కులను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పంపిణీ చేశారు. స్థానిక శ్రీధర్‌గార్డెన్స్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేశారు. చేజర్ల మండలంలోని గుమ్మా రమేష్, షేక్ ఇమామ్‌ఖాసిమ్, విజయభాస్కర్, వాకా భాస్కరరెడ్డిలకు 10.65లక్షలు, సంగంమండలంలోని దుగ్గి సునందకు 2లక్షలు, ఏఎస్‌పేట మండలం హసనాపురంకు చెందిన మారం గోవర్ధన్‌రావుకు 3.6లక్షలు, మర్రిపాడు మండలం చిలకపాడుకు చెందిన బొర్రా వెంగమ్మకు 18వేలు, ఆత్మకూరు పట్టణానికి చెందిన నాగులపాటి ప్రతాప్‌రెడ్డికి 2.2లక్షలు మంజూరుకాగా వాటిని సంబంధిత కుటుంబాల వారికి అందజేశారు. ఈ నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి విక్రమ్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ముగిసిన గ్రంధాలయవారోత్సవాలు -విజేతలకు బహుమతీప్రధానం





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు శాఖాగ్రంధాలయంలో 56వ జాతీయగ్రంధాలయ వారోత్సవాలు సోమవారంతో ముగియగా ముగింపు సభను మంగళవారం నిర్వహించిన వివిద పోటీల్లో విజేతలకు అతిధులచేతులమీదుగా బహుమతాప్రధానం గావించారు. లైబ్రేరియన్ ఓంకారం శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈసమావేశానికి అతిధులుగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కె.వి.శేషారెడ్డి, ఎన్.వెంకటేశ్వరరెడ్డి, తెలుగుభారతిసేవాసమితి అధ్యక్షుడు సోమవరపు సుబ్బరాయుడులు పాల్గొన్నారు. వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో వివిద పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో గెలుపొందిన విజేతలకు అతిధులు శేషారెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి, సుబ్బరాయుడులు బహుమతులందజేశారు. గ్రంధాలయాల విశిష్టత, ఆవశ్యకత, ప్రయోజనాలను గురించి శ్రీనివాసరాజు, అతిధులు వివరించారు. ఈకార్యక్రమంలో మేధా, ప్రగతి, గాయత్రి ఇంగ్లీష్‌మీడియం ఉన్నత పాఠశాలల కరస్పాండెంట్లు టి.సి.వి.సుబ్బయ్య, ఎస్.రామ్మోహన్‌రెడ్డి, కోటేశ్వరరెడ్డిలు పాల్గొని ప్రసంగించారు. వందూరుగుంట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్తార్‌సాహెబ్, ఉపాధ్యాయులు బి.శ్రీనివాసులు, ఎం.గంగాధరం, లైబ్రరి రికార్డ్‌అసిస్టెంట్ ఎల్.తనూజ, నేతాజి బిడిసి నిర్వాహకులు ప్రసాద్‌రావు, పాఠకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో అధ్యాత్మిక విరజిల్లేలా ఆలయాల నిర్మాణాలు





### -58దేవాలయాలకు 5.8కోట్లు మంజూరు -ఎమ్మెల్యే "మేకపాటి"



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** గ్రామాల్లో అధ్యాత్మిక, భక్తిప్రపత్తులు వెల్లివిరిసేలా దేవాలయాల నిర్మాణాలు జరగాలని, ఆ లక్ష్యంతోనే తాను ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి టిడిపి ఆధ్వర్యంలో శ్రీవాణిట్రస్ట్ ద్వారా ఆత్మకూరు నియోజకవర్గంలో 58 దేవాలయాల నిర్మాణాలు, మరమ్మత్తులకు 10లక్షల రూపాయల వంతున 5.80కోట్ల రూపాయలు మంజూరు చేయించానని స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని శ్రీధర్‌గార్డెన్స్ కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గంలోని ఆలయాల ధర్మకర్తలు, చైర్మెన్లు, సభ్యులు, దేవాదాయశాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించగా అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ప్రసంగించారు. తొలుత ఎమ్మెల్యే జ్యోతిప్రజ్వలనం గావించి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి, మేకపాటి గౌతంరెడ్డిల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయనను వేదపండితులు ఆశీర్వదించి తిరుమలతిరుపతి దేవస్థానం తరపున ఘనంగా సన్మానించి ప్రసాదం అందజేశారు.. ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రతిగ్రామంలో దేవాలయం నిర్మాణం జరగాలన్న సంకల్పంతో టిడిపి చైర్మెన్లు, సిఎం దృష్టికి తీసుకెళ్ళగా 58దేవాలయాలను గుర్తించి 10లక్షల రూపాయల వంతున మంజూరు చేశారని, దాంతోపాటు సోమశిలలోని సోమేశ్వరాలయం, శ్రీహరిస్వామి ఆలయం, చేజర్లలోని చెన్నకేశవస్వామి ఆలయం, సంగంలోని శ్రీసీతారామాలయంల నిర్మాణాలకు కూడా మరో 2.5కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారని ఆయన పేర్కొన్నారు. ఈ ఆలయాల నిర్మాణాలు వెంటనే ప్రారంభించి ముఖ్యమంత్రి జ.న్మదినోత్సవం నాటికి పూర్తయ్యేలా చూడాలన్నారు. మన నియోజకవర్గంలో ఇంతపెద్ద ఎత్తున దేవాలయాలకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, దేవాదాయ శాఖామంత్రి కొట్టు సత్యనారాయణ, టిడిపి మాజీ చైర్మెన్ వై.వి.సుబ్బారెడ్డి, నేటి చైర్మెన్ కరుణాకర్‌రెడ్డిలకు విక్రమ్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో 99దేవాలయాలకు నిధులు మంజూరుకాగా అందులో అత్యధికంగా ఆత్మకూరుకే 58దేవాలయాలకు నిధులు మంజూరు చేశారని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో రానున్న కాలంలో అన్నిరంగాల్లో అభివృద్ధి పరిచి జిల్లాలో ప్రధమస్థానంలో నిలపాలన్న లక్ష్యంగా ప్రత్యేకంగా కృషిచేస్తున్నానని విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో దేవాదాయశాఖ జిల్లా అసిస్టెంట్ కమీషనర్ శ్రీనివాసరావు, ఆత్మకూరు మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, మాజీజెడ్పిటిసి సభ్యులు, ఆత్మకూరు మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, అనంతసాగరం మండలాధ్యక్షురాలు పెయ్యల సంపూర్ణమ్మ, చేజర్ల జెడ్పిటిసి మెంబర్ పీర్ల పార్ధసారధి, ఏఎస్‌పేట మండలాధ్యక్షురాలు బోయళ్ళ పద్మజారెడ్డి,రాజవోలు సొసైటి మాజీ చైర్మెన్ కాటంరెడ్డి నారశింహారెడ్డి, మర్రిపాడు మండల వైసిపి నాయకుడు గంగవరపు శ్రీనివాసులునాయుడు, సంగం మండల వైసిపి నాయకుడు కంఠాబత్తిన రఘునాథరెడ్డి, తదితరులు ప్రసంగించారు. చేజర్ల మండలాధ్యక్షుడు తూమాటి విజయభాస్కర్‌రెడ్డి,ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మెన్లు డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్‌రెడ్డి, సర్దార్, వైసిపి నాయకులు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, పుచ్చలపల్లి రవీంద్రారెడ్డి, ఇందూరు వెంకటరమణారెడ్డి, సయ్యద్ జమీర్‌బాషా, కొండా వెంకటేశ్వర్లు, కొప్పోలు చిన్నపురెడ్డి, కౌన్సిలర్లు చెరుకూరు కామాక్షయ్యనాయుడు, పుచ్చలపల్లి రాధిక, మొలబంటి రాజశేఖర్, దగ్గుమాటి శివకోటారెడ్డి, పొడమేకల పెంచలయ్యయాదవ్, దగ్గుమాటి శివకోటారెడ్డి, మహబూబ్‌బాషా, ఏఎస్‌పేట మండల జెడ్పిటిసి మెంబర్ పందిళ్లపల్లి రాజేశ్వరమ్మ, వైసిపి నాయకులు అంభవరపు కోటిరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, అనంతసాగరం మండల జెసిఎస్ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, ఆలయాల చైర్మెన్లు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదులో బిఎల్‌ఏలు కీలకపాత్ర వహించాలి -ఎమ్మెల్యే మేకపాటి





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గంలో ఓటర్ల నమోదు అంశంలో వైసిపి నియమించిన బూత్‌లెవల్ ఏజెంట్లు కీలకంగా వ్యవహరించాలని స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి సూచించారు. మంగళవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని శ్రీధర్‌గార్డెన్స్‌కళ్యాణమండపంలో నిర్వహించిన బిఎల్‌ఏల శిక్షనా కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. బిఎల్‌ఏలు అప్రమత్తంగా ఉండాలని, అర్హులైన వారందరినీ ఓటర్లుగా చేర్చాలని, మృతిచెందిన ఓటర్లు, ఇతర ప్రాంతాలకు వలసవెళ్ళిన ఓటర్ల వివరాలను గుర్తించాలని, రానున్నది ఎన్నికల సమయం అయినందున అందరూ ఓటర్ల జాబితాలపై దృష్టి సారించాలని ఆయన కోరారు. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బిఎల్‌ఏలకు శిక్షణనిచ్చారు. గ్రామాల్లో లేని ఓటర్ల గురించి ఎన్నికల సంఘానికి ఫిర్యాదుకూడా చేశామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. డిసెంబర్ 9వతేదీ వరకు అవకాశ:ం ఉన్నందున అందరూ వేగంగా, పారదర్శకంగా ఓటర్ల నమోదు, సవరణలపై దృష్టి సారించాలని, అవసరమైన సహకారం తమ కార్యాలయం నుండి లభిస్తుందని విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. అందరూ ఎన్నికలకు సిద్ధం కావాలని ఆయన కోరారు. ప్రజలందరూ సంక్షేమపథకాల ద్వారా అనేక ప్రయోజనాలు పొందారని, మళ్ళీ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని, ఆదిశగా అందరూ తమవంతుగా ఓటర్లను సమాయత్తం చేయాలని విక్రమ్‌రెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, మాజీజెడ్పిటిసి సభ్యులు, ఆత్మకూరు మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, అనంతసాగరం మండలాధ్యక్షురాలు పెయ్యల సంపూర్ణమ్మ, చేజర్ల జెడ్పిటిసి మెంబర్ పీర్ల పార్ధసారధి, ఏఎస్‌పేట మండలాధ్యక్షురాలు బోయళ్ళ పద్మజారెడ్డి,రాజవోలు సొసైటి మాజీ చైర్మెన్ కాటంరెడ్డి నారశింహారెడ్డి, మర్రిపాడు మండల వైసిపి నాయకుడు గంగవరపు శ్రీనివాసులునాయుడు, సంగం మండల వైసిపి నాయకుడు కంఠాబత్తిన రఘునాథరెడ్డి, . చేజర్ల మండలాధ్యక్షుడు తూమాటి విజయభాస్కర్‌రెడ్డి,ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మెన్లు డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్‌రెడ్డి, సర్దార్, వైసిపి నాయకులు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, పుచ్చలపల్లి రవీంద్రారెడ్డి, ఇందూరు వెంకటరమణారెడ్డి, సయ్యద్ జమీర్‌బాషా, కొండా వెంకటేశ్వర్లు, కొప్పోలు చిన్నపురెడ్డి, కౌన్సిలర్లు చెరుకూరు కామాక్షయ్యనాయుడు, పుచ్చలపల్లి రాధిక, మొలబంటి రాజశేఖర్, దగ్గుమాటి శివకోటారెడ్డి, పొడమేకల పెంచలయ్యయాదవ్, దగ్గుమాటి శివకోటారెడ్డి, మహబూబ్‌బాషా, ఏఎస్‌పేట మండల జెడ్పిటిసి మెంబర్ పందిళ్లపల్లి రాజేశ్వరమ్మ, వైసిపి నాయకులు అంభవరపు కోటిరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, అనంతసాగరం మండల జెసిఎస్ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, బిఎల్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలతో బోలెడు సమస్యలు





## -అరికట్టడం అందరి బాధ్యతగా భావించాలి

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** బాల్యవివాహాల వలన బోలెడు సమస్యలు ఉంటాయని, వాటిని అరికట్టేందుకు అందరూ సమిష్టిబాధ్యతగా భావించాలని ఆత్మకూరు మండల విద్యాశాఖాధికారి షేక్ నజీర్‌బాషా పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్,విద్యాశాఖలు బాల్యవివాహాల నిరోధక అవగాహనా సదస్సులు నిర్వహించగా ఆత్మకూరుకు చెందిన స్రెడ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు స్వచ్ఛందంగా సదస్సులు నిర్వహించేలా నిర్ణయించి ఈమేరకు మండలంలోని 10 ఉన్నత పాఠశాలల్లో నిర్వహించారు. అందులో భాగంగా మంగళవారం మండలంలోని కరటంపాడులో జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఇ.మాలకొండరావు అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. అతిధిగా పాల్గొన్న ఎంయివో నజీర్‌బాషా మాట్లాడుతూ 18సంవత్సరాలలోపు బాలికలు, 21సంవత్సరాలలోపు బాలురు వివాహాలు చేసుకోవడం , వారి తల్లిదండ్రులు బలవంతంగా వివాహాలు చేయడం సాంఘికనేరమన్నారు. బాల్యవివాహాలు చట్టరీత్యానేరమేకాకుండా ఆరోగ్యసమస్యలు, దాంపత్యసమస్యలు, కుటుంబకలహాలు, మాతా,శిశుమరణాలు అధికంగా ఉంటాయన్నారు. తల్లిదండ్రులు ఆలోచించి తమ బిడ్డలకు బాల్యవివాహాలు చేయకుండా బాగా చదివించాలని కోరారు. బాల్యవివాహాలు చేసుకున్నవారికి, ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం శిక్షలుంటాయని నజీర్‌బాషా పేర్కొన్నారు. ప్రభుత్వం బాలబాలికలు చదువుకునేందుకు అనేక సౌకర్యాలు, ఆర్థికవెసులుబాటు కల్పించిందని, అందరూ సద్వినియోగం చేసుకుంటూ బాల్యవివాహాల జోలికెళ్ళరాదని ఆయన సూచించారు. స్రెడ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు, అవగాహనా సదస్సు నిర్వహకుడు వాగాల శ్రీహరి మాట్లాడుతూ బాల్యవివాహాల వలన కలిగెడి అనర్థాలను అందరికి వివరించి అవగాహన పెంపొందించాలని తమ సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా 10 ఉన్నత పాఠశాలల్లో సదస్సులు నిర్వహించామన్నారు. బాల్యవివాహాలను సంపూర్ణంగా నిరోధించేలా అందరూ తమవంతుగా కృషిచేయాలని, తమవంతుగా తాను కూడా ప్రత్యేక శ్రద్ధతో కృషిచేస్తానని ఆయన పేర్కొన్నారు. బాల్యవివాహాలు జరుగుతుంటే ఆ సమాచారాన్ని ఐసిడిఎస్ అధికారులకు తెలియజేయాలని, వారు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి నిరోధించడానికి కృషిచేస్తారని శ్రీహరి పేర్కొన్నారు. తనవంతుగా మండలంలోని మహిమలూరు, మురుగుళ్ళ, బట్టేపాడు, అప్పారావుపాళెం, కరటంపాడు, పేరారెడ్డిపల్లి, చెర్లోయడవల్లి, ఆత్మకూరులోని ప్రభుత్వ, వెస్ట్,బాలికల ఉన్నత పాఠశాలల్లో అవగాహనా సదస్సులు నిర్వహించానని ఆయన తెలిపారు. ప్రజలను చైతన్యపరిచేలా కృషి చేశామన్నారు. బాల్యవివాహాలు జరుగుతుంటే 1098 నెంబర్‌కు ఫోన్‌చేసి సమాచారమివ్వాలని కూడా శ్రీహరి కోరారు. ఐసిడిఎస్ అధికారులు, సచివాలయాల్లో మహిళా పోలీసులకు కూడా సమాచారమివ్వాలన్నారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎన్.కేశవనారాయణమ్మ, ఎంయివో2 చలపతి, ఆర్‌పిడిఎస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సిద్ధం పెంచలనరసయ్య, ఆత్మకూరు ఏఎస్ఐ వెంకయ్య, పాఠశాల ఉపాధ్యాయులు పి.మణి, మోహన్‌రావు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో కష్టాల్లో ఉన్నవారికి కాకర్ల సేవలు- కాకర్ల



**సీతారామపురం మేజర్ న్యూస్** కష్టాలలో ఉన్న ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ రూపంలో కాకర్ల సురేష్ తన చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాల ద్వారా కష్టాలలో ఉన్న నిరుపేద ప్రజలకు ఎంతో సహాయం చేశారని నెమళ్లదిన్నె పంచాయతీ మాజీ సర్పంచ్ కాకర్ల ఓబులేసు తెలిపారు. మంగళవారం నాడు నెమళ్లదిన్నె గ్రామంలో జరిగిన కాకర్ల సంజీవని ఆరోగ్య రథాన్ని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కాకర్ల ఓబులేసు మాట్లాడుతూ ఈ రోజుల్లో అడిగిన అన్నం పెట్టని పరిస్థితుల్లో, కష్టం ఎక్కడున్నా, సమస్య ఎక్కడున్నా, శుభకార్యం ఎక్కడున్నా ,తన వాలంటీర్ల ద్వారా తెలుసుకొని మరి కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి ఆర్థిక సహాయం, పెళ్ళికానుక, ఉచితంగా అన్నదానం, నిరుద్యోగులకు ఉపాధి శిక్షణ తరగతులు లాంటి కార్యక్రమాలు చేస్తూ నియోజకవర్గ ప్రజల మనసు గెలుచుకున్న కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ కు నియోజకవర్గ ప్రజలు ఎప్పుడు రుణపడి ఉంటారని తెలిపారు. నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకేష్, సైకిల్ గుర్తు ప్రజల్లో కనిపిస్తుంది అంటే దానికి కారణం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ సేవలేనని గుర్తు చేశారు. గతంలో చాలామంది ఎన్నికల కోసం ట్రస్ట్ ల పేరుతో హడావిడి చేసే వారిని, కానీ రెండు సంవత్సరాల నుంచి ఉదయగిరి ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ పేద ప్రజలకు కడుపునిండా అన్నం పెడుతూ, తెలుగుదేశం కార్యకర్తల కు సైతం తెలుగుదేశంపార్టీ బ్రతికే ఉంది అనే విధంగా నాయకులను కార్యకర్తలను ట్రస్ట్ సేవల్లో అవకాశం కల్పిస్తూ ప్రజలకు తెలుగుదేశం పార్టీని దగర చేశారని తెలిపారు. అనంతరం తిరుపతయ్య బుజ్జి మాట్లాడుతూ 125 మంది కి వైద్య పరీక్షలు చేయించుకుని చికిత్స పొందాలని, 98 మందికి కంటిచూపు పరీక్షలు చేసి కంటి సమస్యను డాక్టర్ గుర్తించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ



**రాపూరు మేజర్ న్యూస్:**-మండలంలోని పోకూరుపల్లి గ్రామ సచివాలయ పరిధిలో ఈ రాష్ట్రానికి జగనే ఎందుకు సీఎం కావాలి అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం దందోలు లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అందరూ కలిసి సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించడం జరిగింది.అనంతరం ఏర్పాటు చేసిన సభ ప్రాంగణంలో ఎంపీడీఓ అప్పాజీ మాట్లాడుతూ నా 30సంవత్సరాల సర్వీస్ లో ఎన్నాడు ఇలాంటి ముఖ్యమంత్రి ని చూడలేదన్నారు. పిర్యాదు ల కోసం జగన్ మోహన్ రెడ్డి తీసుకొచ్చిన 1902 నెంబర్ ధ్వారా జగనన్న కి చెబ్బుదాం కార్యక్రమం ను నిర్వహించడం చాలా సంతోషం ఎలాంటి సమస్య ఉన్న నమోదు చేసుకొనే సదుపాయం కల్పించినారు.సమస్యలు ఉన్నవారు ఈ సదుపాయం ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం రాష్ట్రానికి జగనే సీఎం కావాలి సభను ఉద్దేసించి పలువురు మాట్లాడిన తరువాత వాలంటీర్స్ కి కిట్స్ పంపిణి చేసినారు.అంతేకాకుండా రాష్ట్రానికి జగనే సీఎం ఎందుకు కావాలి బూక్లేట్ ను ఆవిష్కరించిన తరువాత అల్పాహారం ఏర్పాటు చేయడం తో కార్యక్రమంకు విచ్చేసిన అందరూ అల్పాహారం ను భుజంచిన అనంతరం వైఎస్ఆర్సిపి జెండా ఆవిష్కరణ జరిగింది.ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు,కార్యకర్తలు,వైసీపీ అభిమానులు,మండల స్థాయి నాయకులు,పంచాయతీ కార్యదర్శిలు,వాలంటీర్స్ పొదుపు సంఘల సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ గుర్తించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే మళ్లీ జగనే సీఎం కావాలి-ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్

**గూడూరు రూరల్, మేజర్ న్యూస్** రాష్ట్రంలో అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే మళ్ళీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని శాసనమండలి విప్ మేరుగ మురళీధర్ పేర్కొన్నారు. మంగళవారం గూడూరు పట్టణంలోని 6వ సచివాలయంలో ఏపీ వై నీడ్ జగన్ అనే కార్యక్రమాన్ని అన్నం మురళీధర్ ఆధ్వర్యంలో వైసీపీ నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చారన్నారని తెలిపారు.పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు అందించాలన్న దృఢ సంకల్పంతో జగనన్న రాష్ట్రంలో అనేక ఉద్యోగ అవకాశాలు కల్పించి గ్రామాల్లో సచివాలయాలు,వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేశారని చెప్పారు.ప్రజల సంక్షేమాన్ని కోరుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుస్తున్న ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. అభివృద్ధి పాలనను ప్రజలకు చేరువ చేయాలన్న ఉద్దేశంతో గ్రామ సచివాలయం,వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చి పారదర్శక పాలనను అందిస్తున్నారన్నారని అన్నారు.2014 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందన్నారు డ్వాక్రా రుణాలను పూర్తిగా మాఫీ చేస్తానని చెప్పి చేయకుండా మోసం చేసిందని చివర్లో పసుపు కుంకుమ కింద డబ్బులు పంచి జనాల మోసం చేయాలనుకుందని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 2019 వరకు ఉన్న డ్వాక్రా రుణాల మొత్తాన్ని దశలు వారీగా మాఫీ చేస్తూ వస్తున్నారని చెప్పారు.ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న వ్యక్తి జగన్ ఒక్కరేనన్నారు. అర్హులైన పేదలందరికీ కార్పొరేట్ విద్య, వైద్యం అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు. టిడిపి హయాంలో ఉద్యోగాలను భర్తీ చేయలేకపోతే నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి మోసం చేశారని కానీ జగన్మోహన్ రెడ్డి మానస పుత్రిక అయిన వాలంటీర్లను,సచివాలయ ఉద్యోగులను నియమించి ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందించేందుకు నూతన చరిత్రకు చరిత్రకు శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమానికి ముందుగా ప్రభుత్వ సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అదేవిధంగా కార్యక్రమానంతరం పార్టీ జెండా ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణ వైసిపి అధ్యక్షులు బొమిడి శ్రీనివాసులు , గూడూరు పట్టణ జే సి ఎస్ కన్వీనర్ రాఘవరెడ్డి, వైసీపీ నాయకులు బట్ట గోపి యాదవ్, వాకాటి శ్రీధర్ రెడ్డి, రూపేష్ రెడ్డి, అల్తాఫ్ , మాగుంట మధు రెడ్డి,సచివాలయ కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# నవరత్నాలతో ప్రతి కుటుంబానికి లబ్ధి

**చేజర్ల, మేజర్ న్యూస్:** వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాలు పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతుందని చేజర్ల ఎంపీపీ తూమాటి విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. చేజర్ల మండలంలోని పెరుమాళ్ళపాడు సచివాలయంలో మంగళవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అధికారులతో కలిసి డిస్ ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాలుగన్నరెళ్ళ వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం హయాంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు ద్వారా లక్షల రూపాయలు చేకుర్చామని అన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పీర్ల పార్థసారథి, జెసిఎస్ కన్వీనర్ పునూరు గంగాధర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు జయరామయ్య నాయుడు, శ్రీధర్ నాయుడు, మస్తాన్, శ్రీహరి నాయుడు, అజ్మీర్, చేజర్ల సర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు, శేకరయ్య, ఆనంద్ రెడ్డి, పంచాయితీ సెక్రెటరీ శ్రీనివాసులు, గృహ సారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు.



# కావలిలో కాంగ్రెస్ పార్టీ ఉందా..? ఉంటే నాయకులు ఏమయ్యారు...?





**కావలి మేజర్ న్యూస్:** అతి పెద్ద ప్రజాస్వామిక పార్టీగా 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ కావలి పట్టణంలో కనుగుమరిగయిందా....? లేక కావలి పట్టణంలోనే కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకుంటూ ఉన్న నాయకులు ఏమయ్యారో... కావలి పట్టణ ప్రజలకు అంతు పట్టడం లేదని కావలి పట్టణ ప్రజలు, ప్రజాసంఘాలు, ప్రతిపక్ష నాయకులు ఆశ్చర్యాన్ని వ్యక్త పరుస్తున్నారు.దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కావలి పట్టణంలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించేందుకు కూడా కరువైన పరిస్థితిని కావలి పట్టణంలో చూస్తున్నాం, గతంలో కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యేగా నిలబడిన వ్యక్తి మరియు ఇటీవల కాలంలో కావలి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కమిటీలు కూడా వేయడం జరిగింది. అయితే కావలి నియోజకవర్గం లో ఒక్కరు కూడా ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వెయ్యడానికి పట్టించుకున్న నాధులే లేరా కాంగ్రెస్ పార్టీ అంటే ఇంతకీ దిగజారి పోతుందా అని ప్రజల్లో ఒక ప్రశ్నగా మిగిలిపోయింది. కావలిలో ఒకే ఒక్కడు రాహుల్ గాంధీ జోడయాత్ర సందర్భంగా కాశ్మీర్ టు కన్యాకుమారి వరకు సైకిల్ యాత్ర చేసిన కాంగ్రెస్ మరియు రాహుల్ గాంధీ అభిమాని కుంతురు శ్రీనివాసులు ఒకే ఒక్కడు... ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం కావలి కాంగ్రెస్ పార్టీ నాయకులకు చెంపపెట్టు అయినది కావలి పట్టణంలో ఈ విషయం కాంగ్రెస్ పార్టీలోనూ ఇతర రాజకీయ పార్టీలో కూడా సంచలనంగా మారింది. శ్రీనివాసులుకుంతురు మంగళవారం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలవాలని, గెలిస్తే రాష్ట్ర ప్రజలకు దేశ ప్రజలకు ఎంతో ఉపయోగకరమని ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే అది ఒక్క కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందని, నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలన్న, అధికారులు ప్రశాంతంగా ఉండాలన్న రైతులు సురక్షితంగా, సంతోషంగా ఉండాలన్న అది ఒక్క కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందని సైకిల్ యాత్రను ప్రారంభించామనికుంతురు శ్రీనివాసులు తెలిపారు.

# దర్గా సిబ్బందిపై దాడి ..పోలీసులకు ఫిర్యాదు



**అనుమసముద్రం పేట మేజర్ న్యూస్** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ వారి దర్గాలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్న హజరతయ్య పై హైదరాబాద్ కు చెందిన ఇద్దరు వ్యక్తులు దాడి చేయడంతో గాయాలైన సంఘటన చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే ప్రతిరోజు 9 గంటలకు దర్గాలో సలాములు ప్రార్థన జరిగే సమయంలో ఆడవాళ్లకు మగవాళ్లకు వేరువేరుగా ప్రదక్షణ ప్రదేశాలు దర్గా నిర్వాహకులు ఏర్పాటు చేసి ఉండడం జరిగింది అయితే హైదరాబాద్ నుండి ఏ ఎస్ పేట దర్గా దర్శనానికి వచ్చిన అయజుద్దీన్, రఫీ ఉద్దీన్ అనే యువకులు మహిళలు ప్రదక్షిణలు చేసే చోట నిలబడి ఉండడంతో గమనించిన వాచ్ మెన్ వారిని అక్కడినుండి వెళ్లాలని మందలించగా కోపోద్రిక్తులైన హైదరాబాద్ యువకులు వాచ్ మెన్ చేతిలోని కర్ర లాగుకొని అతనిపై దాడికి పాల్పడ్డారు ఈ విషయాన్ని గమనించిన దర్గా సిబ్బంది ఈవో హుస్సేన్ అక్కడికి చేరుకొని సర్ది చెప్పే క్రమంలో వారి పై కూడా తిరుగుబాటు చేయడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు ఆ మేరకు స్థానిక ఎస్ఐ నరేష్ ఏఎస్ఐ నజీర్ భాషలు ఆ యువకులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి గాయమైన వాచ్ మెన్ హజరతయ్య ను చికిత్స నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు పోలీసులు తెలిపారు

## సొసైటీల ద్వారా రైతు నేస్త కార్యక్రమం

## కేంద్ర సహకార బ్యాంక్ సీఈవో సరిత





**వింజమూరు మేజర్ న్యూస్** జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా డిసెంబర్ ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు రైతు నేస్తం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు కేంద్ర సహకార బ్యాంకు సీఈవో వై సరిత తెలిపారు మంగళవారం వింజమూరులోని సొసైటీని సందర్శించి అనంతరం సొసైటీ చైర్మన్ మలిరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు కాకాని గోవర్ధన్ రెడ్డి ఆదేశాలతో డిసెంబర్ ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు రైతు నేస్తం కార్యక్రమాన్ని పరుస్తున్నట్లు తెలిపారు ముందుగా ఆత్మకూరు ఉదయగిరి సంఘం వింజమూరు సొసైటీల పరిధిలోని సీఈఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు తదుపరి ప్రస్తావం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా రెండు వేల కోట్లతో వ్యాపారం సాగుతుందని దీన్ని ఇలాగే కొనసాగించి బృహత్తరంగా కొనసాగించాలని ఆమె తెలిపారు సొసైటీబ్యాంకుల ద్వారా కరెంట్ ఖాతాలు ఎస్బి ఖాతాలు జీరో అకౌంట్ ఖాతాలను ప్రారంభించేందుకు రైతులకు అవకాశం ఉన్నట్లు ఆమె తెలిపారు సొసైటీ బ్యాంకులో ఖాతా తెలిసినవారికి ఫ్రీ ఇన్సూరెన్స్ సౌకర్యం ఉంటుందన్నారు రైతు నేస్తం ద్వారా 330 రూపాయల్లో చెల్లించి బ్యాంకులో ఖాతా తీసుకోవాలని ఆమె తెలిపారు అంతేకాకుండా కిసాన్ రుణమేళా ద్వారా దీర్ఘకాలిక మరియు స్వల్పకాలిక రుణాలను అందజేస్తున్నట్లు తెలిపారు రుణాలు పొందిన వారు సకాలంలో సక్రమంగా చెల్లించినట్లయితే మిగిలినటువంటి వారికి అవకాశాన్ని కల్పించే వీలుంటుందని తెలియజేశారు బ్యాంకులో డిపాజిట్లపై అధిక వడ్డీని అందజేస్తున్నట్లు తెలిపారు వీటన్నిటితోపాటు విద్యార్థులు గృహ రుణాలు వాహన రుణాలు తదితర రుణాలను కూడా అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు కేంద్ర సహకార బ్యాంక్ అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగపరచుకొని రైతుల తమ వ్యవసాయాన్ని ముందుకు సాగించుకోవాలని తెలిపారు అనంతరం సొసైటీ చైర్మన్ సీఈఓ వై సరితను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో ఏజీఎం లు శ్రీనివాసరెడ్డి అహమ్మద్ భాషా రమేష్ సెక్షన్ ఆఫీసర్ శ్రీ విద్య స్థానిక బ్యాంక్ చీఫ్ మేనేజర్ నారాయణ సూపర్వైజర్ మల్లికార్జున వింజమూరు సొసైటీ సీఈవో మేకల రమణయ్య ఆయా మండలాల బ్యాంకుల మేనేజర్లు సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత జగనన్నదే

## ఆంధ్ర ప్రదేశ్ కి జగనే ఎందుకు

## కావాలంటే కార్యక్రమం



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గత నాలుగు సంవత్సరాల కాలంలో నేరుగా లబ్ధిదారులకు చేరే విధంగా చేయడం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి సాధ్యమని ఏఎస్ పేట మండల జెసిఎస్ కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం ఏఎస్పేట మండలంలోని చౌట భీమవరం గ్రామ సచివాలయం ఆవరణలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు అనంతరం మా నమ్మకం నువ్వే జగనన్న చార్టులను నాయకులు ఆవిష్కరించారు ఈ సందర్భంగా జేసీఎస్ మండల కన్వీనర్ పులిమివెంకట రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేశాడని అందుకే రాష్ట్రానికి మరల జగన్మోహన్ రెడ్డి కావాలని తెలిపారు అలాగే వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి వారి ద్వారా సంక్షేమ ఫలాలు నేరుగా లబ్ధిదారికే అందే విధంగా చూస్తున్నారని తెలిపారు రాబోయే ఎన్నికల్లో మరల వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు అలాగే ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు మాలపాటి తిరుమల నాయుడు కృష్ణయ్య నాయుడు మోహన్ నాయుడు మాధవ్ కృష్ణయ్యసచివాలయ కన్వీనర్లు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## డీకే డబ్ల్యూ కాలేజీలో వరల్డ్ ఫిష్ డే.



**నెల్లూరు ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలోని డీకే డబ్ల్యూ కాలేజ్ లో జంతు శాస్త్రం, ఆక్వా కల్చర్ విభాగాల ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్య దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.గిరి ప్రపంచ మత్స్య దినోత్సవ ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం జంతు శాస్త్రం హెచ్. ఒ.డి శ్రీ రంజని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మత్స్య సంపద సస్టైనబుల్, ఆక్వా కల్చర్ ప్రాక్టీసెస్ గురించి వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమాదేవి, జంతు శాస్త్ర అధ్యాపకులు, పి. ఆర్. ఓ .జోజి పాల్గొన్నారు.

## రైతులకు ఈ క్రాప్ నమోదు

## దృవపత్రాలుపరిశీలన

**ఉదయగిరిమేజరే న్యూస్.** ఉదయగిరి వ్య వసాయ డివిజన్ పరిధి లో వరిపంటనమోదు చేసుకున్న రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా పంటసమోదు దృపత్రాలు పంపిణీ చేయు న్నట్లు ఇన్చార్జ్ వ్యవసాయ సహాయ సంచాలకులు పి.చెన్నారెడ్డి పేర్కొన్నారు. ఆయన మంగళ వారం తన కార్యాలయలలో విలేకర్లతో మాట్లాడుతూ ఈక్రాప్ సమోదు దృవ పత్రాలు ఆన్లైన్లో ప్రింటింగ్ తీసుకుని రైతులకు అందించేందుకు ప్రతి రైతుభరోసా కేంద్రానికి రూ.500లు జిల్లా వ్యవసాయశాఖ అధికారిణి వి. సత్యవాణి విడుదల చేసినట్లు తెలిపారు.సీతారాం పురం మండలంలో 550మంది, ఉదయగిరి564, మర్రిపాడు 944, దుత్తలూరు392, వరికుంటపాడు 556మంది రైతులకు ఈక్రాప్ సమోదు దృప పత్రాలు అందిస్తున్నామన్నారు.

## పంట కాలువలకు మహర్దశ..

## వైసిపి సీనియర్ నాయకులు కే రఘునాథ్ రెడ్డి...

## రైతులు ఎమ్మెల్యే విక్రమ్ కి ధన్యవాదములు



**సంగం.మేజర్ న్యూస్.** సంఘం మండలం. చెన్నవరపాడు గ్రామము నందు పంట కాలువలో గుర్రపు డెక్క తో, గడ్డితో నిండిపోయి నందు వల్ల పొలాలకు సాగునీరు అందకపోవడంతో మండల వైసీపీ సీనియర్ నాయకులు కే రఘునాథ్ రెడ్డి దృష్టికి సమస్యను ఆ గ్రామ రైతులు గత కొద్ది రోజుల క్రితం తీసుకెళ్లారు. రఘునాథ్ రెడ్డి స్పందించి స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డి వద్దకు సమస్యను తీసుకెళ్లి న వెంటనే ఆయన స్పందించి పంట కాలువల్లో పూడిక తీతను తీయాలని ఆదేశాలు ఆదేశించారు. మంగళవారం..

నీరు ప్రవహించే పంట కాలువ నందు చెట్లను గుర్రపు డెక్కను ఎక్స్ లెటర్ ద్వారా తొలగించి రైతుల కష్టాలను తీర్చారు.

గత కొంత కాలంగా ఈ పూడిక సమస్యతో బాధపడుతున్న చేన్నవరప్పాడు రైతులు నేడు ఆ పంట కాలువ నందు పూడిక తీసేయగా రైతులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి కి, మండల వైసీపీ సీనియర్ నాయకులు కె రఘునాథ్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

అప్రమత్తంగా ఉండండి...

## లోతట్టు ప్రాంతాలను సందర్శించండి

## టీడీపీ నాయకులు, కార్యకర్తలకు మాజీ మంత్రి

## పొంగూరు నారాయణ పిలుపు.



**నెల్లూరు మేజర్ న్యూస్:** జిల్లా వ్యాప్తంగాగత రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయని ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని మాజీ మంత్రి, సిటీ నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ సూచించారు. టీడీపీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలందరూ, ప్రజలకి అందుబాటులో ఉండాలన్నారు. జిల్లాకి వర్షాలు ఉన్న నేపథ్యంలో,లోతట్టు, ముంపు ప్రాంతాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వారిని నారాయణ ఆదేశించారు.

## సీఎం సహా నిధి నుండి

## రెండు లక్షలు మంజూరు..

## మండల వైసీపీ సీనియర్ నాయకులు. కే

## రఘునాథ్ రెడ్డికి ధన్యవాదములు..

**సంగం. మేజర్ న్యూస్.**ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రిలీఫ్ ఫండ్ ద్వారా సంఘానికి చెందిన దుగ్గి వెంకటేశ్వర్ల కి రెండు లక్షల రూపాయలు ఆర్థిక సాయం ఆత్మకు నియోజకవర్గ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి చేతుల మీదగా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి కార్యాలయంలో సంగం గ్రామానికి చెందిన దుగ్గి వెంకటేశ్వర్లు కి రెండు లక్షల రూపాయలు అందజేసినందుకు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి, సంగం మండల వైసీపీ సీనియర్ నాయకులు కే రఘునాథ్ రెడ్డికి, ఆర్యవైశ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదములు కృతజ్ఞతలుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల నాయకులు అనుమాల శెట్టి రామారావు, దేవాలయ చైర్మన్ పెరుమాళ్ళ రవీంద్రబాబు,ఆర్. రమేష్ బాబు, అబ్జర్వర్ ఊటుకూరు జనార్దన్ రెడ్డి,ముస్లిం మైనార్టీ నాయకులు, ఎస్.కె జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

# నిధులు గోల్మాల్ పై లోకాయుక్త విచారణకు ఆదేశం...




## 6 కోట్ల మేర పంచాయతీ నిధులు దుర్వినియోగం.?.

## అనుమాల శెట్టి రామారావు ఫిర్యాదు...

**సంగం.మేజర్ న్యూస్.** సంగం గ్రామపంచాయతీలో 2010 నుండి 2022 వరకు జరిగిన అభివృద్ధిపనులకు సంబంధించి రికార్డులు లేకపోవడంతోగ్రామానికి చెందిన అనుమాల శెట్టి రామారావువిచారణ జరపాలని లోకాయుక్తనుఆశ్రయించారు. ఈ సందర్భంగా 6 కోట్ల రూపాయలు మేర నిధులు దుర్వినియోగం పై సంగం గ్రామపంచాయతీలో మంచినీటి సరఫరా, మోటార్ల మరమ్మతులు, విద్యుత్ బిల్లులు, ఎల్ఈడి బల్బుల నిర్వహణ, పారిశుద్ధ్యసామాగ్రి, విద్యుత్ పరికరాల కొనుగోలు, గ్రామ పంచాయతీ, ఎన్ఆర్ఆస్ఈజీఎస్ నిధులు గోల్మాల్ అయ్యాయని లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. పనులకు నేరుగా చెల్లింపులు, ఇంటిపన్ను వసూలు,ఇతర శాఖల ద్వారా వచ్చిన నిధులకు గ్రామపంచాయతీలో ఎలాంటిరికార్డులు లేకపోవటంతో సంగం గ్రామానికి చెందిన అనుమాల శెట్టిరామారావు లోకాయుక్తను ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన లోకాయుక్తవిచారణకు ఆదేశాలు జారీ చేసింది.పంచాయతీ పరిధిలో ఇంటి రిజిస్ట్రేషన్కు ఇచ్చిన ప్రొసీడింగ్ లేఖలు,ప్రభుత్వ భూములలో కట్టిన ఇళ్లకు పంచాయతీ ఆమోదం, పై అధికారులఅనుమతి లేకుండా ఈవో శ్రీకాంత్ ఇష్టం వచ్చినట్టు ఎన్వోసీ కాపీలుఇచ్చారని ఆయన తెలిపారు. ఈ పనులన్నింటిలో సుమారు 6 కోట్లరూపాయల అవినీతి జరిగిందని రామారావు లోకాయుక్తకు ఫిర్యాదుచేశారు. దీనిపై విచారణ జరిపి 23లోగా నివేదిక సమర్పించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు.

# దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్.

## - ప్రతి గ్రామానికి 20 కోట్లు లబ్ధి

## - కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి.

**విడవలూరు మేజర్ న్యూస్.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సంక్షేమ పథకాల అమలులో దేశంలోని ఆదర్శ రాష్ట్రంగా నిలిచిందని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అన్నారు మండలంలోని రామతీర్థం గ్రామంలో మంగళవారం జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత వైయస్సార్సీపి జెండాను ఆవిష్కరించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాల కంటే ఎక్కువ హామీలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు ముఖ్యంగా ప్రతి గ్రామంలో 20 కోట్లకు తగ్గకుండా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ముస్లింలకు నేరుగా వారి ఖాతాలలో సంక్షేమ పథకాల నగదును జమ చేయడం జరుగుతుందన్నారు ఇందులో భాగంగా రామతీర్థం గ్రామంలో 18 కోట్ల నాలుగు లక్షల అందించామని తెలిపారు. దేశంలోనే మన రాష్ట్రంలో 2.25 లక్షల కోట్లతో దాదాపు 33 పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఈ నాలుగున్నర సంవత్సరంలో ప్రజల మధ్య ఎవరు ఉన్నారు ప్రజలకు ఎవరు పనులు చేసి పెట్టారు గమనించాలని కోరారు నాలుగున్నరలు కనిపించని వ్యక్తులు ఇప్పుడు వివిధ రంగుల చుక్కలు వేసుకొని ఎన్నికల కోసం ప్రజల మధ్యకు వస్తున్నారని గుర్తు చేశారు. ఎవరైనా ఎన్నికలు దగ్గరకు వస్తున్నాయంటేనే సంక్షేమ పథకాలను ప్రవేశపెడతారని కానీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని తెలిపారు అలాగే రైతుల దృష్టిలో ఉంచుకొని రెండు లక్షల



ఎకరాలకు సాగునీరు అందించేందుకు నీటిని విడుదల చేశామని గుర్తు చేశారు సాగునీటి విషయంలో కూడా దసరా వేషగాడు అయిన టిడిపి నాయకులు రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. కరోనా సమయంలో కూడా పచ్చ చొక్కాలు వాళ్ళు కనిపించలేదని కేవలం వాలంటరీలు సచివాలయ సిబ్బంది వైఎస్ఆర్సిపి నాయకులు మాత్రమే ప్రజలకు అందుబాటులో ఉన్నారని గుర్తు చేశారు. చంద్రబాబు ఉంటేనే కరువు వస్తుందని రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతారని గుర్తు చేశారు మన ప్రభుత్వం అధికారంలో ఉంటే దేవుడు కూడా సానుకూలంగా స్పందించే వర్షాలు కురిపిస్తున్నాడని గుర్తు చేశారు అనంతరం వివిధ బాధ్యత కుటుంబాల పిల్లలకు ఫిక్సిడ్ డిపాజిట్ బాండులను అందజేయడంతో పాటు నూతనంగా వాలంటరీలకు ధృవీకరణ పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో డి సి ఎం ఎస్ చైర్మన్ వీరి చలపతిరావు జడ్పిటిసి లక్ష్మయ్య సర్పంచ్ సృజన వైఎస్ఆర్సిపి నాయకులు అచ్యుత్ రెడ్డి నవీన్ కుమార్ రెడ్డి ఆవుల వాసు చెంచురత్నం వెంకటేశ్వర్లు హరి లక్ష్మీనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



**వరికుంటపాడు మేజర్ న్యూస్:-** ఒక్క రూపాయి కూడా లంచం లేకుండా ప్రజలకు ప్రభుత్వ పథకాలను అందించినటువంటి ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ఉదయగిరి వ్యవసాయం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ అలీ అహ్మద్ అన్నారు వరికుంటపాడు మండల పరిధిలోని తూర్పు బోయమడుగుల సచివాలయ పరిధిలో వై ఎపి నీడ్ జగన్ కార్యక్రమాన్ని వైసిపి మండల కన్వీనర్ మందలపు తిరపతి నాయుడు, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ మాగంటి శ్రీనివాసులు, మండల జెసిఎస్ కన్వీనర్ బొడ్డు వెంకటేశ్వర్లు, సర్పంచ్ చల్లకొలుసు నాగరాజు, ఎంపీడీవో చెవూరి శ్రీదేవి ల ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా సచివాలయ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలకు సంబంధించిన పథకాల లబ్ధిదారులకు ఎంత నగదు లబ్ధి చేకూరిందో జాబితా బోర్డును ఆవిష్కరించారు అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా పరిపాలన సాగిస్తూ ఉన్నారన్నారు తూర్పు బోయమడుగుల సచివాలయ పరిధిలోని జడదేవి, తూర్పు చన్నంపల్లి, తూర్పు బోయమడుగుల గ్రామాల పరిధిలో పథకాల ద్వారా 12 కోట్ల రూపాయల నిధులను ముఖ్యమంత్రి నేరుగా లబ్ధిదారుల ఖాతాలలో నగదు జమ చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు అంతే కాకుండా పరోక్షంగా సచివాలయ పరిధిలో ఉండేటువంటి గ్రామాలలో సచివాలయ భవనాలు సిమెంట్ రోడ్లు వంటి తదితర అభివృద్ధి పనులకు సంబంధించి ఏడు కోట్ల రూపాయల పైచిలుకు నగదును ఖర్చు చేశారు అన్నారు ఎలా ప్రతి సచివాలయాల పరిధిలో కోట్ల రూపాయల నిధులను ఒక్క రూపాయి కూడా లంచం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం హర్షనీయ మన్నారు అంతేకాకుండా ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతి సచివాలయానికి అదనంగా 20 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించారని అటువంటి వారిని శాసనసభ్యులుగా గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని కనుక 2024 ఎన్నికల్లో రాజగోపాల్ రెడ్డిని శాసనసభ్యులుగాను వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగాను పార్లమెంటు సభ్యులుగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరపైనా ఉందన్నారు ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు గుంటుపల్లి రామాంజనేయులు, సీనియర్ నాయకులు గవదగట్ల మల్లికార్జున, సచివాలయ కన్వీనర్ లు కుందూరు కొండయ్య, ఎర్రమల ప్రభాకర్ రెడ్డి, మాగంటి సుభాషిణి, రాయవరపు మధుసూదన్ రావు, దారపునేని చెన్నారాయుడు, మాజీ సర్పంచ్ మేడసాని చెన్నకేశవులు, ఉండేల వెంకటసుబ్బారెడ్డి, బొల్లా మురళి, కొండేపోగు దిలీప్ కుమార్, బాదం సురేష్ రెడ్డి, చిందే నారాయణ, పెండ్యాల తిరపతయ్య, ఎర్రగూటి మాలకొండారెడ్డి, మాగంటి తిరుపతయ్య, బత్తిని కొండమ్మ, ఎంఎల్ఎన్ నారాయణరాజు,తదితరుల పాల్గోన్నారు.

# టిడిపికి రాం రాం..





**జోరు వానలోనూ వైఎస్ఆర్సిపిలోకి ఆగని వలసల జోరు**

**30వ డివిజన్ నుండి 250 మంది**

**టిడిపి నుండి వైసీపీలోకి చేరిక**

**వైసిపి కండువగపి పార్టీలకి ఆహ్వానించిన ఎంపీ ఆదాల**

**అన్ని విధాల అండగా ఉంటా, ఏ కష్టం వచ్చినా**

**ముందుంటాను - ఎంపీ ఆదాల**

**సీనియర్ నేత వైవి రామిరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం**

**మంచి వ్యక్తి ఆదాలన్నతోనే మా పయనం - ఖాసీం**

**నెల్లూరు,మేజర్న్యూస్:** మండుటెండయినా జోరు వానైనా ఆయన వైపే అందరూ చూపు. ఆయన ఎక్కడుంటే అక్కడే అభివృద్ధి అక్కడే మంచితనం. ఏ శుభ ముహూర్తాన నెల్లూరు రూరల్ నియోజకవర్గం బాధ్యతలు తీసుకున్నారో అప్పటినుండి నేటి వరకు రూరల్ నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు తీస్తుంది. అదే స్థాయిలో ఆదాలన్న మంచితనం, సమర్థవంతమైన నాయకత్వంపై పూర్తి స్థాయిలో నమ్మకంతో వైఎస్ఆర్ సీపీలోకి వలసల జోరు కొనసాగుతూనే ఉంది. ఇందులో భాగంగా మంగళవారం నెల్లూరు నియోజకవర్గంలోని 30వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ నుండి 250 మంది టీడీపీ మద్దతుదారులు ఆ పార్టీకి రాం..రాం చెప్పి, రూరల్ ఎమ్మెల్యే నాయకత్వంపై నమ్మకం లేక వైఎస్ఆర్సిపి సీనియర్ నేత వై వి రామిరెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి గారి సమక్షంలో వైఎస్ఆర్సిపి కండువా కప్పుకున్నారు. భారీ ర్యాలీగా బయలుదేరిన టిడిపి మద్దతుదారులు జై జగన్, ఆదాల ప్రభాకర్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి, జిందాబాద్ ఆదాల ప్రభాకర్ రెడ్డి, జై ఆదాల జై జై ఆదాల అనే నినాదాలతో ఎంపీ కార్యాలయం కు చేరుకున్నారు. వైఎస్ఆర్సిపిలో చేరేందుకు పెద్ద ఎత్తున విచ్చేసిన ప్రతి ఒక్కరిని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. అనంతరం క్లస్టర్ అధ్యక్షులు టీవీఎస్ కమల్, స్థానిక నాయకులు సతీష్ ల సారథ్యంలో ఖాసిం మిత్ర బృందం వారిని వైఎస్ఆర్సిపి కండువా కప్పి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై, తమ నాయకత్వంపై విశ్వాసంతో వైఎస్ఆర్సిపిలో చేరేందుకు ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఎటువంటి కష్టం వచ్చినా తాను ముందు ఉంటానని పార్టీలో చేరిన వారికి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి భరోసా కల్పించారు. తాము ఇప్పుడు వరకు తెలుగుదేశం పార్టీలో కొనసాగామని, అయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విధానాలు నచ్చి, మంచి వ్యక్తి ఎంపీ ఆదాలన్న నాయకత్వంపై సంపూర్ణ విశ్వాసంతో ఇకనుండి వైఎస్ఆర్సిపిలో కొనసాగుతూ ఎంపీ ఆదాలన్నకు అండగా ఉంటామని, వచ్చే ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీ ఇచ్చేందుకు కృషి చేస్తామని వైఎస్ఆర్సిపిలో చేరిన ఖాసిం మీడియాకు తెలిపారు. ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి గారి సమక్షంలో తెలుగుదేశం పార్టీ నుండి వైఎస్ఆర్సిపిలో చేరిన వారిలో చెరుకుపల్లి పద్మ, బీబీజాన్, విజయ, నర్మదా నందకిషోర్, అశోక్, కృష్ణ, శ్రీనివాసులు, ఈశ్వరయ్య, రమణయ్య సంపూర్ణ ప్రసాద్ ప్రసన్న, సిరి తదితరులతోపాటు 250 మంది వైఎస్ఆర్సిపి లో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పోట్లురి స్రవంతి జయవర్ధన్, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి,సీనియర్ వైఎస్ఆర్సిపి నాయకులు స్వర్ణ వెంకయ్య, పాలకీర్తి రవి, కోఆప్షన్ సభ్యురాలు సయ్యద్ మొబీనా, ఆదిరెడ్డి, ఏవీఎస్ రెడ్డి, ఎం రామయ్య, పద్మజ యాదవ్, కొండేటి నరసింహారావు, యం.రోజా రాణి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి ఉత్పత్తి ఎక్కడ ఉండకూడదు అమ్మేవారిపై కఠిన చర్యలు- జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి.



**నెల్లూరు క్రైమ్ మేజర్ న్యూస్:**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా స్థాయి (నార్కోటిక్స్ కోఆర్డినేషన్ మీటింగ్) కమిటీ సమన్వయ సమావేశంను జిల్లా ఎస్పీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ కె. తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని శాఖలు మరింత సమన్వయంతో మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు కొనసాగించాలన్నారు.మాదక ద్రవ్యాల నివారణకు పటిష్ట ప్రణాళికలు, జిల్లాలో గంజాయి ఉత్పత్తి ఎక్కడ ఉండకూడదు. అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.మ్యాజిక్ మష్ రూమ్స్, మాదక ద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు జిల్లాలోని ఆర్టీసీ, రైల్వే రవాణా వ్యవస్థ, చెక్ పోస్టులు, ఎంట్రీ పాయింట్ల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు.జిల్లాలో గంజాయి పంటల అక్రమ సాగుపై వ్యవసాయం %ఢ% అటవీ శాఖ అధికారులు పరవేక్షణ చేయాలి. ఎన్ డి పి ఎస్ చట్టం పై "గ్రామీణ ప్రాంతాలలో" మాదకద్రవ్యాల హానికరమైన ప్రభావాలపై, అక్రమ సాగుపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.

డార్క్ స్పాట్స్ ను గుర్తింపు, శివారు ప్రాంతాలు ఆయా ప్రదేశాలలో లైటింగ్ ఏర్పాటు చేసి ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు.పోలీసు, రెవెన్యూ, విద్యా శాఖ అధికారులు పాఠశాలలు, కళాశాలల్లో మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా అవగాహనకార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు.

జిల్లాలోవైద్య శాఖ మాదకద్రవ్య వ్యసనం , పునరావాస కేంద్రాల పర్యవేక్షణ చేపట్టాలన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో తనిఖీలు నిర్వహించాలి.తదుపరి అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) గంజాయి విక్రయ, అక్రమ రవాణాను చేధించి కేసుల నమోదు, ముద్దాయిల అరెస్ట్, స్వాధీనం చేసుకున్న వివరాలు, అరికట్టేందుకు చేపడుతున్న ప్రణాళికలను పి . పి.టి ద్వారా వివరించారు. జిల్లా వ్యాప్తంగా కూడలి ప్రాంతాలలో హోర్డింగ్స్, ఫ్లెక్సీలు ఏర్పాటు మరియు స్కూల్స్, కళాశాలలో 183 డ్రగ్ అబ్యూజ్ ప్రివెన్షన్ కమిటీలు ఏర్పాటు చేసి, గత నెలలో26 విద్యాసంస్థలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

అనంతరం నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ స్టేక్ హోల్డర్స్ మాట్లాడుతూ వారివారి సలహాలు, సూచనలు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ అడిషనల్ ఎస్పీ (అడ్మిన్), డి యం %ఢ% హెచ్ ఓ జిల్లా ఎస్పీ వెల్ఫేర్, డి. ఈ. ఓ, టెర్రిటోరియల్ ఫారెస్ట్ ఆఫీసర్, సబ్ కలెక్టర్ కందుకూరు, జె డిఅగ్రికల్చర్, జాయింట్ కమీషనర్ కమర్షియల్ ట్యాక్స్, ఇండియన్ కోస్ట్ గార్డ్ కమాండెంట్, ఆర్డీవో, కెపి పోర్ట్ సీఈఓ, ఇంటలిజెన్స్ అధికారులు, జిల్లా సెబ్ అధికారులు , సబ్ డివిజన్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## నాయుడుపేట పట్టణలో అధ్వానంగా రోడ్లు.

**-అవస్థలు పడుతున్న వాహన చోదకులు**

**- ప్రజలుపాలకులారా పట్టించుకోండి ప్రజల ఇబ్బందులను.**

**-గ్యాస్ పైప్ లైన్. వాటర్ లైన్లు అంటూ మున్సిపాలిటీ మురికిమయం చేసిన కంపెనీలు.**

**టెండర్ పేరుతో గ్యాస్ వాటర్ లైన్లు పేరుతో రోడ్లు ధ్వంసం .**

**-కమిషనర్ సారు మీకు కనిపించవా మా ఇబ్బందులు. మరమ్మతుల కోసం తీసుకోలేరా వారిపై చర్యలు**



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్**

నాయుడుపేట మున్సిపాలిటీలోని 25 వార్డుల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి.ఓవైపు గ్యాస్ పైప్ లైన్లు, మరోవైపు వాటర్ పైప్ లైన్లకు తీసిన కాలవలను నామమాత్రంగా పూడ్చడంతో పట్టణ ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. పైపులైన్లు,వాటర్ లైన్లు ఏర్పాటుచేసిన కాంట్రాక్టర్లు పైప్ లైన్లు ఏర్పాటు చేయడం కోసం తీసిన కాలవలు చిన్నపాటి వర్షానికి కృంగిపోవడంతో ఆటోలు,ద్విచక్ర వాహనాలు రోడ్లపై ఏర్పాటు చేసిన ఆ కాలవల్లో ఇరుక్కుని ప్రమాదాలు జరుగుతున్నాయి.మంగళవారం పట్టణంలోని అగ్రహారపేటలో ఓ ట్రక్ ఆటో గ్యాస్ పైప్ లైన్ ఏర్పాటుకు తీసిన కాలువలో ఇరుక్కుపోయింది. ఆటో బోల్తా కొట్టుకుంటే ప్రాణ నష్టం జరిగి ఉండేది.పట్టణంలో గ్యాస్,వాటర్ లైన్ల కోసం ఏర్పాటు చేసిన కాలువలకు శాశ్వత మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## ఆదాలతో మలిరెడ్డి భేటీ

**- వైకాపా లో చేరికపై చర్చ ?**



**నెల్లూరు ,మేజర్ న్యూస్**ప్రముఖ న్యాయవాది మలిరెడ్డి శ్రీనివాసరెడ్డి రెడ్డి మరోమారు నెల్లూరు ఎంపీ, రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డితో భేటీ అయ్యారు. మంగళవారం రాత్రి వీరి కలయిక ప్రాధాన్యతను సంతరించుకుంది. గత కొద్ది రోజులుగా శ్రీనివాసులు రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఆదాలను కలవడం చర్చకు దారి తీసింది.